ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం శుక్రవారం 10-5-2024 సంపుటి :1 సంచిక :252 పేజీలు : 4 వెల : 5-00



విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక


## ఎన్నికలపైనే ఆంధ్రా భవిష్యత్

- విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ జరగాలి
- విశాఖ గాజువాకలో భారీ బైక్ ర్యాలీ
- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు


2లో

## సిఎం జగన్ విదేశీ పర్యటనపై విచారణ

14కు వాయిదా వేసిన సిబిఐ కోర్టు



2లో

## ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కు కాదు

- రాజ్యాంగం కల్పించిన హక్కు కూడా కానేకాదు

-కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై ఇడి అఫిడవిట్


2లో

### చంద్రబాబు బాగా

# ముదిరిపోయిన తొండ

మిగతా 2లో



రాయలసీమ జిల్లాల్లో సిఎం జగన్ సుడిగాలి ప్రచారం



- ఊసరవెల్లి కన్నా అధ్వాన్నం చంద్రబాబు
- ఓట్ల కోసం బాబు దొంగ ప్రేమ కురిపిస్తున్నాడు
- గతంలో ఒక్క మంచి పనిచేయని బాబును నమ్మొద్దు
- ముస్లిం రిజర్వేషన్లు రద్దుచేస్తామన్న బిజెపితో జతకట్టాడు
- రూ.14, 165 కోట్ల చెల్లింపులకు ఈసీ బ్రేక్ వేయించేలా చేశారు
- జగన్ వస్తేనే మళ్లీ సంక్షేమం కొనసాగుతుంది

అనంతపురం,మే9 ఆంధ్రప్రగతి చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబు బాగా ముదిరిపోయిన తొండ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న బీజేపీతో ఎలా జతకడతారని ప్రశ్నించారు. మరోవైపు మైనార్టీల ఓట్ల కోసం బాబు దొంగ ప్రేమ కురిపిస్తున్నాడని మండిపడ్డారు. ఆరునూరైనా ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు. సిఎం జగన్ గురువారం రాయలసీమ జిల్లాల్లో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. కర్నూలు, కళ్యాణదుర్గం, రాజంపేటల్లో ప్రచారంలో టిడిపి, కూటమిలపై విరుచుకుపడ్డారు. జగన్ గెలిస్తేనే సంక్షేమం సాగుతుందన్నారు. కల్యాణదుర్గంలో సీఎం జగన్ ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రూ.14, 165 కోట్ల చెల్లింపులకు ఈసీ బ్రేక్ వేసిందని.

### ఉత్తరాంధ్ర ఆత్మగౌరవం

# తాకట్టు పెట్టిన బొత్స

కరెంటు ఛార్జీలు, మద్య నిషేధంపై జగన్ జవాబుచెప్పాలి

చీపురుపల్లిలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు



చీపురుపల్లి,మే9ఆంధ్రప్రగతి

కరెంటు ఛార్జీలు, మద్య నిషేధంపై జవాబు చెప్పిన తర్వాతే జగన్ ఓట్లు అడగాలని తెదేపా అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయనగరం జిల్లా చీపురుపల్లిలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స సత్యనారాయణ తాకట్టు పెట్టారని, పదవులన్నీ ఆయన కుటుంబానికేనని విమర్శించారు. మోదీ గురించి బొత్స కాదు.. దమ్ముంటే జగన్ మాట్లాడాలన్నారు. ప్రజల జీవితాలు మార్చేందుకే సూపర్ సిక్స్ తెచ్చామన్నారు. డ్వాక్రా సంఘాలు పెట్టింది నేనే.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత కూటమిదేనని భరోసా ఇచ్చారు. తోటపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి నెలలోగా నీరిచ్చే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. బకాయిలతో కలిపి జులైలో రూ.7వేలు పింఛను ఇస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్ర తెదేపాకు కంచుకోట. ఈ ప్రాంతమంటే ప్రత్యేక అభిమానం.

- మిగతా 2లో పేజిలో

# మార్పు దిశగా దేశ రాజకీయాలు

### తాజా ఎన్నికల పరిస్థితులపై మీడియాతో ఏచూరి

మోడీ నిరంకుశత్వంపై తిరుగుబాటు

లౌకికి శక్తులకు దక్కనున్న రాజ్యాధికారం

రాజ్యాంగం రద్దు చేసే ప్రయత్నాలు


వివరాలు 2లో

దేశంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకంగా ఉన్నాయని సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. తప్పకుండా ఈసారి దేశంలో మార్పు ఖాయం.. ప్రభుత్వం మారడం తధ్యమని స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ..వికసిత్ భారత్ అంటే ప్రజల జీవనం వికసించాలన్నారు.

# కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది


2లో

- రాహుల్ పిల్ల చేష్టలు..మోడీ గ్యారెంటీల మధ్య పోటీ
- తెలంగాణలో 10సీట్లకు పైగానే గెలుస్తున్నాం
- భువనగిరి సభలో అమిత్ షా విమర్శలు

# చంద్రబాబు బాగా ముదిరిపోయిన తొండ

(మొదటి పేజీ (తరువాయి)

. టీడీపీ, బీజేపీ, జనసేన కుట్రతో పేదలకు నష్టం జరుగుతోందని దుయ్యబట్టారు. రైతులు, విద్యార్థులు, మహిళలకు డబ్బులు చేరకుండా కుట్ర చేయడంతో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించకుండా మోకాలడ్డు పెట్టిందని మండిపడ్డారు. ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం పథకాల చెల్లింపులకు ఈసీ నిరాకరించిందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా చేసిందని సీఎం జగన్ తెలిపారు. తెలంగాణలో అనుమతిచ్చి ఏపీలో అనుమతివ్వలేదని గుర్తు చేశారు. 2019 పసుపు కుంకుమకి అనుమతిచ్చిన ఈసీ.. ఇప్పుడు నిరాకరించిన విషయాన్ని ప్రస్తావించారు. కూటమి ఒత్తిడి, ఫిర్యాదులతో ఈసీ నిరాకరించినట్లు విమర్శించారు. వైఎస్సార్ కల్యాణమస్తు పథకం చెల్లింపులకు ఈసీ అడ్డు చెప్పిందని, ఐదేళ్ల నుంచి అమల్లో ఉన్న పథకాల చెల్లింపులకు నిరాకరించినట్లు పేర్కొన్నారు. ఈసీ నియమించిన స్క్రీనింగ్ కమిటీ సిఫార్సు చేసినా నిరాకరించిందని తెలిపారు. కూటమి కుట్ర రైతులు, విద్యార్థులు, మహిళలకు శాపంగా మారిందని మండిపడ్డారు. చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనని.. పొరపాటున బాబుకు ఓటేస్తే.. పథకాలు ముగింపేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేట రైల్వే కోడూరు రోడ్డులో ప్రచార సభలో మాట్లాడుతూ చంద్రబాబు.. మోదీ, అమిత్‌షాను తీసుకొచ్చి సభలు పెట్టించారు. ప్రత్యేక హోదా హామీ వస్తుందేమోనని ప్రజలు ఎదురుచూశారు.. వాళ్లు ప్రత్యేక హోదా హామీ ఇవ్వకుండా.. విమర్శించి వెళ్లిపోయారని అంటూ సీఎం జగన్ మండిపడ్డారు. చంద్రబాబు అంతటి అవినీతిపరుడు దేశంలోనే లేడని మోదీ అన్నారు. కూటమిలో చేరగానే అదే నోటితో చంద్రబాబును పొగుడుతున్నాడు. చంద్రబాబు, దత్తపుత్రుడికి ఏం కావాల్లో అది మాత్రమే మాట్లాడారు. పెత్తందార్ల కూటమిని వ్యతిరేకించండి‘ అంటూ సీఎం జగన్ పిలుపునిచ్చారు. గతంలో ఇదే కూటమి ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చారా?. చంద్రబాబు కూటమి.. పెత్తందార్ల కూటమి. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొస్తే.. వ్యతిరేకించారు. పెత్తందార్ల పిల్లలు మాత్రమే ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవాలా? 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చాం. 2 లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాం. అక్క చె÷-లలెమ్మలకు నేరుగా రూ.2 లక్షల 70 వేల కోట్లు అందించాం‘ అని సీఎం వివరించారు. గతంలో ఎప్పుడైనా ఇంత మంచి జరిగిందా?. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మార్చాం. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చాం. 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, స్జబెక్ట్ టీచర్లు. ప్రభుత్వ స్కూళ్లలో 6వ తరగతి నుంచే డిజిటల్ బోధన. ఇంటర్నేషనల్ యూనివర్శిటీలతో సర్టి÷డ్ కోర్సులు. పిల్లల చదువు కోసం తల్లులను పోత్సహిస్తూ అమ్మఒడి. విద్యారంగంలో జరిగిన విప్లవాలు.. గతంలో ఎప్పుడైనా జరిగాయా?. మహిళా సాధికారతకు అర్థం చెప్తూ అక్క చె÷-లలెమ్మలకు తోడుగా ఉన్నాం. మొదటిసారి మేనిఫెస్టో అనే పదానికి విశ్వసనీయత తీసుకొచ్చాం అని సీఎం జగన్ పేర్కొన్నారు. రాజంపేటలో అక్కచెల్లెమ్మల పేరిట 4వేల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్, ఇళ్ల నిర్మాణం..చేపట్టామని అన్నాఉ. మరో 4 రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగబోతోంది..జరగబోయే ఈ ఎన్నికలు పథకాల కొనసాగింపును నిర్ణయించేవి.. మీ జగన్ తీసుకొచ్చినన్ని పథకాలు గతంలో ఎప్పుడైనా ఉన్నాయా? ఈ తరహాలో పేదవాడి మీద ధ్యాస పెట్టిన ప్రభుత్వం గతంలో చూశారా?ప్రత్యేకహోదాను అమ్మేశారు, పెత్తందార్ల కూటమిని వ్యతిరేకించండి..చంద్రబాబు ఎక్కడికి వెళ్తే అక్కడ



దాన్ని జిల్లా కేంద్రం చేస్తా అంటున్నాడు..రాజంపేట, మదనపల్లి, రాయచోటిలను జిల్లా కేంద్రం చేస్తానంటున్నాడు నమ్ముతారా అని ప్రశ్నించారు. రాజంపేటలో పింఛా డ్యాం ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేశాం. అన్నమయ్య ప్రాజెక్ట్, గాలేరు-నగరి కాల్వ పనులు పూర్తి చేయాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి. రాజంపేట కేంద్రంగా అన్నమయ్య కాలేజ్‌ను యూనివర్శిటీగా తీర్చిదిద్దాం. మీ బిడ్డ తీసుకున్న నిర్ణయం రాజంపేట చరిత్రలో నిలిచిపోతుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత రాజంపేటలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## సిఎం జగన్ విదేశీ పర్యటనపై విచారణ

హైదరాబాద్,మే9 ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి లండన్ పర్యటనపై సీబీఐ షాక్ ఇచ్చింది. యూకే వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. ఈ నెల17 నుంచి జూన్ 1 వరకూ యూకే వెళ్ళేందుకు అనుమతి ఇవ్వాలని జగన్ తరుపు న్యాయవాది తెలిపారు. కుటుంబంతో జెరూసలేం, లండన్, స్విట్జర్లాండ్ వెళ్లాల్సి ఉందన్నారు. లండన్‌లో కుమార్తెలు ఉండడంతో వారితో ఉండేందుకు విదేశాలకు వెళుతున్నారని జగన్ తరుపు న్యాయవాది తెలిపారు. జగన్ విదేశీ పర్యటనపై సీబీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. అక్రమాస్థుల కేసులో విచారణ జరుగుతోందని.. అనుమతి ఇవ్వొద్దని కోర్టును సీబీఐ కోరింది. ఈ దశలో విదేశీ పర్యటనలకు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ తరుపు న్యాయవాది తన వాదనలు వినిపించారు. గతంలో కూడా విదేశీ పర్యటనకు సీబీఐ కోర్ట్ అనుమతించిందని తెలిపారు. ఇరు వాదనలు పూర్తయ్యాయి. ఈ కేసులో తీర్పును ఈ నెల 14 కు సీబీఐ కోర్ట్ వాయిదా వేసింది. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ 13వ తేదీన ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి విదేశీ పర్యటన ప్రణాళిక బయటకు వచ్చింది.

## ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కు కాదు

న్యూఢిల్లీ,మే9 మద్యం కుంభకోణంకు సంబంధించి.. మనీ ల్యాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. ఆయన ఎన్నికల ప్రచారం చేసే హక్కు.. ప్రాథమికమైనది కాదని స్పష్టం చేసింది. అలాగే రాజ్యాంగం కల్పించిన హక్కు కాదు.. న్యాయపరమైన హక్కు కూడా కాదని ఈడీ పేర్కొంది. గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ను ఈడీ దాఖలు చేసింది.ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన దాఖలాలు అయితే లేవని ఈడీ తన అఫిడవిట్‌లో పేర్కొంది. అదీకాక ఆయన ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి కూడా కాదని వివరించింది. గతంలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమన్లు తప్పించుకొనేందుకు అరవింద్ కేజ్రీవాల్... ఈ తరహా పద్దతిని అనుసరించారని తన అఫిడవిట్‌లో ఈడీ గుర్తు చేసింది. ఎన్నికల ప్రచారం కోసం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న ఏ రాజకీయ నాయకుడు మధ్యంతర బెయిల్ ఇచ్చిన ఘటనలు అయితే లేవని తెలిపింది. గత మూడేళ్లలో చాలా ఎన్నికలు జరిగాయని.. అయితే అరెస్ట్ అయిన ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని అఫిడవిట్‌లో సోదాహరణగా వివరించింది. ఓ వేళ ఎన్నికల ప్రచారం కోసం కేజ్రీవాల్‌కు ప్రత్యేక రాయితీతో మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. అది చట్టం పరిధి దాటినట్లు అవుతుందంది. అనైతిక రాజకీయ నాయకులు ఎన్నికల ముసుగులో దర్యాప్తు నుంచి తప్పించుకొనేందుకు మధ్యంతర బెయిల్ పేరిట ప్రయత్నిస్తారని తన అఫిడవిట్‌లో ఈడీ ఆరోపించింది. ఓ వేళ జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న వ్యక్తులు ఎన్నికల బరిలో నిలిచినా.. వారికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని ఈడీ తన అఫిడవిట్‌లో గుర్తు చేసింది. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో ఈడీ, కేజ్రీవాల్ తరఫు న్యాయవాదుల వాదనలను జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మసనం విని.. తీర్పును శుక్రవారానికి రిజర్వ్ చేసింది.ఆ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వవద్దంటూ.. సుప్రీంకోర్టులో ఈడీ అఫిడవిట్ దాఖలు చేసింది. ఓ వేళ.. అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. అధికారిక విధుల్లో పాల్గొనడం కానీ..్గ ÷ళ్లైపై సంతకాలు కానీ చేయకూడదంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది

భువనగిరి,మే9 రాహుల్ పిల్ల చేష్టల గ్యారంటీలు.. మోదీ గ్యారంటీల మధ్య జరుగుతున్న ఎన్నికలివని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా తయారైందని, ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ ఏం చెబుతారో దానిని తప్పకుండా చేస్తారని, రాహుల్ ఇచ్చిన గ్యారంటీలు అమలయ్యే పరిస్థితి లేదని అన్నారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ అమలు కాలేదు.ు
వారికి ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం ఇవ్వలేదు. వరి, గోధుమలకు రూ.500 బోనస్ అందించలేదు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను ఎన్నటికీ నెరవేర్చదు. ఆ పార్టీ 70 ఏళ్లుగా అయోధ్య విషయాన్ని పక్కన పెట్టిందని విమర్శించారు.

నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ మధ్య జరుగుతున్న ఎన్నికలివి. కుటుంబ అభివృద్ధి-దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి మధ్య ఎన్నికలు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లకు పైగా స్థానాలు గెలుస్తాం. దేశవ్యాప్తంగా మొత్తం 400 లోక్‌సభ స్థానాలు సాధిస్తాం. తెలంగాణలో గత ఎన్నికల్లో 4 లోక్‌సభ సీట్లు గెలిచాం. ఈసారి 10కి పైగా గెలుస్తాం. రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్కోర్‌తో దేశంలో 400 సీట్లకు మార్గం సుగమం అవుతుంది. అబద్దాలతో ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ యత్నిస్తోందని అన్నారు.

## ఎన్నికలపైనే ఆంధ్రా భవిష్యత్

విశాఖపట్టణం,మే9
ఎన్నికల్లో గాజువాక సిపిఎం అభ్యర్థి ఎం జగ్గునాయుడు, విశాఖ ఎంపీ అభ్యర్థి సత్యారెడ్డి, పశ్చిమంలో సిపిఐ అభ్యర్థి విమల, విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే స్టీల్ ఎ÷-లాంట్‌కు రక్షణ, ప్రజా కార్మిక పోరాటాలకు బలం అని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఉదఘటించారు. స్టీల్ ప్లాంట్ గేట్ బిసి చెరువు స్టీల్ ప్లాంట్ వద్ద గురువారం ఉదయం ఇండియా బ్లాక్ సిపిఎం ఆమ్ ఆద్మీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన సభకు అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ రోజున ఏకకాలంలో జరుగుతున్న పార్లమెంట్, శాసనసభ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ఎన్నికల్లో మూడు పక్షాలు పోటీల్లో నిలిచాయన్నారు. మొదటిది అధికారపక్షమైన



వైసిపి, మరొకటి కేంద్ర అధికార పక్షమైన బిజెపి. బిజెపితో కూడిన టిడిపి జనసేన, మూడోది ఇండియా కూటమిగా ఏర్పడిన కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఆమ్ ఆద్మీ పార్టీలు ఉన్నాయన్నారు. ఇందులో ఎవరిని గెలిపించుకుంటే దేశానికి, రాష్ట్రానికి అదేవిధంగా స్టీల్ ప్లాంట్ కూడా మేలు జరుగుతుందో ప్రజల నిర్ణయించాలన్నారు. నిజానికి మూడు పార్టీలు మూడు పక్షాలు ఉన్న అందులో రెండు పక్షాలకు చెందిన వైసిపి టిడిపి జనసేన బిజెపి ఒకటే వైఖరి వీరు రాష్ట్రానికి ద్రోహం చేసేందుకే రాజకీయాలు చేస్తున్నా రన్నారు. ఈరోజు దేశానికి రాష్ట్రానికి మేలు చేసేలా స్టీల్ ప్లాంటుకు ఒక ప్రత్యేకమైన మార్గాన్ని చూపిస్తుంది కేవలం ఇండియా కూటమి మాత్రమేనని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం టిడిపి ప్రభుత్వం ఐదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో మోడీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసేందుకు సన్నాహాలు చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నాలు టిడిపి ప్రభుత్వం చేయలేదని ప్రశ్నించారు. అనంతరం మరో 5 ఏళ్ళు వైసిపి అధికారంలో ఉన్నప్పటికీ కేంద్రం స్టీల్ ఎ÷-లాంట్‌ను అమ్మేస్తామంటుంటే కార్మికులు కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటాలకు ఎటువంటి మద్దతు ఇవ్వకుండా, ఎటువంటి చర్యలు చేపట్టకుండా లోపయి కారీగా బీజేపీకి వత్తాసు పలికిందన్నారు.

## మార్పు దిశగా దేశ రాజకీయాలు

విజయవాడ,మే9: దేశంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకంగా ఉన్నాయని సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. తప్పకుండా ఈసారి దేశంలో మార్పు ఖాయం.. ప్రభుత్వం మారడం తధ్యమని స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ..వికసిత్ భారత్ అంటే ప్రజల జీవనం వికసించాలన్నారు. కానీ అదానీ, అంబానీలు వికసిస్తే.. దేశం వృద్ధి చెందినట్లు కాదని సెటైర్ వేశారు. ఇండియా కూటమి విజయంలో తమ వంతు పాత్ర పోషిస్తామన్నారు. లౌకిక శక్తులన్నీ కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజ్యంగం, ప్రజాస్వామ్యం, పౌర హక్కులు కాపాడేందుకు లౌకకి ప్రభుత్వం ఎంతో అవసరం అని చెప్పుకొచ్చారు. దేశంలో అనేక ప్రాంతాలు పరిశీలించాక.. ప్రజల్లో ఈ మార్పు వచ్చిందని గుర్తించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం ఉంటుందా?.. లేదా?, వచ్చే పరిణామాలు తట్టుకుంటాయా?.. లేదా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రయత్నం దేశంలో జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతున్న అనేక దారుణాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు ఇచ్చామన్నారు.

## ఉత్తరాంధ్ర ఆత్మగౌరవం తాకట్టు పెట్టిన బొత్స



(మొదటి పేజీ (తరువాయి)

బటన్ నొక్కి ప్రజలకు ఇచ్చింది ఎంత.. జగన్ తిన్నదెంత? ఆయన చెప్పినవన్నీ అబద్దాలే.. ఎప్పుడూ నిజం మాట్లాడరు. వంద సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చిన పార్టీ తెదేపా. నిత్యావసరాలు, పెట్రోల్ ధరలు ఎందుకు పెంచారో చెప్పాలి? మీ భూములు, ఆస్తులపై ఎవరి ఫొటో ఉండాలి. భూ పత్రాలపై రాజముద్ర కావాలా.. జగన్ ఫొటో కావాలా? వైకాపాను ఓడిస్తే తప్ప మీ భూములకు భద్రత ఉండదు. సంక్షేమ కార్యక్రమాలు ఏమీ నిలిచిపోవు... మరింత పెంచుతాం. వచ్చే ఐదేళ్లు అద్భుతంగా పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటా. మేం వచ్చాక తొలి సంతకం మెగా డీఎస్సీపైనే. చీపురుపల్లిలో పరిశ్రమలు ఏర్పాటు చేసే బాధ్యత నాది. ఎప్పుడూ రైతు సంక్షేమాన్ని పట్టించుకునే పార్టీ మాది. అప్పు తెచ్చి బటన్ నొక్కడం జగన్ పని.. సంపద సృష్టించి పేదలకు పంచడం నా పని. రేపటి కురుక్షేత్ర యుద్ధంలో ధర్మం గెలవాలి. మీ జీవితాలు, మీ పిల్లల జీవితాలు మార్చే ఆయుధం ఓటు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## నా ప్రేమ, మద్దతు పవన్‌కల్యాణ్‌కే.

### అల్లు అర్జున్ పోస్ట్



హైదరాబాద్: సినీ నటుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు రాజకీయ మద్దతు తెలిపే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. పిఠాపురం ప్రజలు పవన్‌ను గెలపించాలని కోరుతూ అగ్ర కథానాయకుడు చిరంజీవి వీడియో విడుదల చేసిన సంగతి తెలిసిందే.
తాజాగా స్టార్ హీరో అల్లు అర్జున్‌పవన్‌కు మద్దతు తెటలిపారు. ఆయన రాజకీయ ప్రయాణం అద్భుతంగా సాగాలని ఆకాంక్షిస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్‌పెట్టారు.“ పవన్‌కల్యాణ్‌గారి ఎన్నికల ప్రయాణం విజయవంతంగా సాగాలని కోరుకుంటూ హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తున్నా. మీరు ఎంచుకున్న మార్గం, సేవ చేయాలన్న నిబద్ధత పట్ల నేను ఎంతో గర్విస్తున్నా. ఒక కుటుంబ సభ్యుడిగా నా ప్రేమ, మద్దతు ఎప్పటికీ మీకే ఉంటాయి. మీ ఆకాంక్షలు, లక్ష్యాలు నెరవేరాలని కోరుకుంటున్నా” అని పేర్కొన్నారు.ఇటీవల జనసేన పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు హీరో నాని ప్రకటించారు. ‘పవన్ కల్యాణ్.. మీరు పెద్ద రాజకీయ యుద్ధాన్ని ఎదుర్కోనున్నారు. మీ సినిమా కుటుంబ సభ్యుడిగా మీరు కోరుకున్న విజయాన్ని సాధించాలని ఆశిస్తున్నా’ అని పేర్కొన్నారు. చిరంజీవి వీడియోను తన ఎక్స్ వేదికగా పంచుకున్న రామ్‌చరణ్ ‘భవిష్యత్ కోసం పాటుపడే నాయకుడు పవన్ కల్యాణ్‌ను గెలిపించండి’ అని పోస్ట్ చేశారు.


# నంద్యాలలో ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళనం

## -ఒక్క తాటిపై వచ్చి ఫరూక్ కి మద్దతు తెలిపిన ముస్లిం మైనార్టీలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:
నంద్యాల టౌన్ స్థానిక ఫరూక్ నగర్ నందు అబ్దుల్ సుభాన్ , అబ్దుల్ కఫార్ , మౌలానా ఫిదా హుస్సేన్ , 7 వార్డు ఇంచార్జ్ సైలాబ్ , ఉస్మాన్ , సద్దాం ఏర్పాటుచేసిన ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళనం నందు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి , మాజీ మంత్రులు ఏరాస్ ప్రతాపరెడ్డి , మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తులసి రెడ్డి , ఏవిఆర్ ప్రసాద్ , నూర్ భాషా దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబాన్ , టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. మైనార్టీలకు సుమిచిత స్థానం కల్పించింది ఒక తెలుగుదేశం పార్టీయే అన్నారు. గతంలో మైనార్టీల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని దులహన్ పథకం కింద 50 వేల రూపాయలు గతంలో కేటాయించడం జరిగిందని అదేవిధంగా మసీదులకు గాని , ఈద్గాలో గాని అభివృద్ధికి ఎంతో డబ్బుల కేటాయించడం జరిగిం దన్నారు. అలాగే చదువులకు కూడా తెలుగు దేశం పార్టీ సహకరించడం జరిగింది అన్నారు కానీ ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వాటన్నిటినీ విస్మరించి మైనార్టీ పథకాలాన్ని ఎత్తివేయడం జరిగిందన్నారు . కాబట్టి ప్రజలందరూ గమనించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు కి గెలిస్తే ఇంకా సంక్షేమ పథకాల అభివృద్ధి పథకాలు ఎక్కువగా అందిస్తామని దీన్ని దృష్టిలో పెట్టుకోవాలని తెలియజేశారు కావున మే 13న జరిగే ఎన్నికలలో నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను (ఎన్ఎండి ఫరూక్) , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి గారి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని మైనార్టీలను కోరారు

# నంద్యాల పట్టణం 34వ వార్డులో విస్తృత ప్రచారంలో... నాగిని రవి సింగారెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే09:
నంద్యాల మున్సిపాలిటీ పరిదిలోని 34 వార్డు వెంకటాచలం కాలనీలో గురువారం వార్డు ఇంచార్జి మాజీ కౌన్సిలర్, నంద్యాల మూడవ పట్టణ అధ్యక్షుడు జాకీర్ హుసేన్ ఆద్వర్యంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి సతీమని నాగిని రవి సింగారెడ్డి విసృత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు, నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలను తెలియజేస్తూ ఎన్నికల కరపత్రాలను అందజేశారు. స్థానిక ప్రజలు గజమాలలతో, హారతులతో అపూర్వస్వాగతం పలికారు.ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రం బాగుపడాలంటే సీఎంగా జగన్ మోహన్ రెడ్డిని చేసుకోవాలని, ప్రజలు మరోసారి వైఎస్సార్సీపీని గెలిపించాలనికోరారు. నంద్యాలలో కేవలం ఒక్కసారి అధికారంలో ఉన్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేశారని, మరింత అభివృద్ధి చేపట్టేందుకు ప్రజలు ఈనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో ఓట్లు వేసివేయించి గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష టీడీపీ సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థి 21 సంవత్సరాలు అధికారంలో పలు పదవుల్లో ఉంటూ మంత్రిగా అధికారం చేపట్టినా నంద్యాలకు ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఇది ప్రజలు గమనించాలనికోరారు. ఆఖరి అవకాశం అంటూ ప్రజలును మోసం చేసేందుకు ప్రయత్ని స్తున్నారనివారి మోసాలను నమ్మవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, కృష్ణారెడ్డి,శివాజి, కృష్ణారెడ్డి, షబ్బీర్, వలి, అబ్దుల్లా, సత్తార్, హుసేన్నా, దస్తగిరి, అలీసా, హుసేన్ బాష,హుసేన్ వలి, నాగరాజు, శివ, షరీఫ్, మాజీ వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం

**-తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేసిన ఆర్యవైశ్యులు.**

**-ఆర్యవైశ్యుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉంటుంది.**

**-నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09
నంద్యాలలో స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్ నందు ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం మేలిశెట్టి హరినాథ్ , జే వి సి హారిక , సులోచన ,ఖండే శ్యాంసుందర్ లాల్ , ఖండే ఆనంద్ గురూజీ , గంగిశెట్టి విజయ్ కుమార్ , అడ్డగాల వెంకటేశ్వర్లు , భవనాసి నాగ మహేష్ , బింగు మల్ల శ్యాంసుందర్ , వినయ్ కుమార్ , గొల్ల జయ కృష్ణ , మేడా మురళి , కసెట్టి కృష్ణమూర్తి తదితరుల ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి , మాజీ మంత్రివర్యులు ఏరాసు ప్రతాప్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి , రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎస్వీవై రెడ్డి హయాంలో మార్కెట్ ఫీజ్ లేదన్నారు. రోడ్డు విస్తరణ తెలుగుదేశం హయం లో జరిగిందని అభివృద్ధి అంటే తెలుగుదేశం తెలుగుదేశం అంటేనే అభివృద్ధి అని జగన్ మోహన్ రెడ్డి వారి ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులతో ఎవరితో మాట్లాడడని అన్నారు. పవన్ కళ్యాణ్ వ్యక్తిగత విషయాలు మాట్లాడటం జగన్ కె దక్కుతుందని అన్నారు. కబ్జా దారులు శిల్పా కుటుంబమే అని ఆరోపించారు. వేంకటాచలం కాలనీలో కోటి రూపాయల స్థలం ఎవరూ ఆక్రమించుకున్నారో అందరికీ తెలుసన్నారు. పదవులు కు ఖరీదు పెట్టడం శిల్పా కుటుంభానికి దక్కుతుందన్నారు. రాజకీయాలు హుందాగా చేయాలి, వత్తిడి చేయకూడదన్నారు. ఎమ్మెల్యే ఇంట్లో కరెంట్ వుంది, మా ఇంట్లో కరెంట్ లేక ఇబ్బంది పడ్డానని నవ్వులు కురిపించారు. అలాగే ఆర్యవైశ్యుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని వారికి రాజకీయపరంగా అన్ని విధాలుగా చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని తెలియజేశారు. అనంతరం నంద్యాల ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను (ఎన్ఎండి ఫరూక్) , నంద్యాల ఎంపీ ఎప్పుడు పోటీ చేసిన బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి వేయించి భార్య మెజారితే గెలిపించాలని ఆర్యవైశ్యులను కోరారు. తెలుగుదేశం పార్లమెంటు అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ. జగన్ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులు బాగుపడలేదని . ఆర్యవైశ్యుల కు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయి నిధులు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఎలక్షన్ కోడ్ అని ఆర్యవైశ్యులు ను ఇబ్బందులు పెట్టిన విషయం గుర్తు చేశారు. జగన్ గ్రాబింగ్ యాక్ట్ అని ఆరోపించారు. నంద్యాలలో ఏ రాజకీయ నాయకులు కోట్లాది రూపాయల ఆస్తులు ఇవ్వలేదని కేవలం ఆర్యవైశ్యులు మాత్రమే నాకు తెలిసి 800 కోట్ల స్థలాలు ఇచ్చిన ఘనత మీకే దక్కుతుందని అన్నారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని తెలుగుదేశం పార్టీ అధికారికంగా ప్రకటిస్తుందని పేర్కొన్నారు.మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ పెద్ద ప్రమాదం ల్యాండ్ టైటిల్ లింగ్ యాక్టు . జగనన్న భూ భక్షణ సర్వే గా అభివర్ణించారు. మీ బిడ్డ అని చెపుతూ భూములు కొట్టేయడానికి అని తెలుసుకోవాలని అన్నారు. సొంత తల్లి ఎక్కడుందో .. ఇద్దరు చెల్లెళ్ళు మా అన్నకు ఓటు వేయొద్దని రోడ్లు వెంట తిరుగుతున్నారని సొంత కుటుంబాన్ని చూసుకోలేని జగన్ రాష్ట్ర ప్రజలను ఎలా చూసుకుంటారని కడప ఫ్రాక్షన్ మెంటాలిటీ జగన్ నైజం అన్నారు. అమరావతిని ఖూనీ చేసిన ముఖ్య మంత్రి జగన్ అన్నారు. పంచభూతాలను జగన్ దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆర్యవైశ్యులు అందరూ ఓటింగ్ లో పాల్గొంటే అవతలి వారికి డిపాజిట్లు కూడా దక్కవన్నారు.

మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో నే ఆర్యవైశ్యులకు అభివృద్ధి జరిగింది. భూమా నాగిరెడ్డి, ఫరూఖ్ పోటీ పడి అభివృద్ధి చేశారు. బహిరంగ చర్చకు ఎన్ని సార్లు పిలిచినా నంద్యాల ఎమ్మెల్యే ఎందుకు రాలేదని . జగన్ ప్రభుత్వంలో పన్నులు వేయడం తప్ప అభివృద్ధి లేదన్నారు. జగన్ చెప్పిన అభివృద్ధి పనులు ఇక్కడ ఏం జరగలేదని తెలుగుదేశం పార్టీలో చేసిన అభివృద్ధి తప్ప ఈ ఐదు సంవత్సరాల లో ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ మాట్లాడుతూ. నంద్యాలలో ఆర్యవైశ్యులు డిగ్రీ కళాశాల, టిటిడి, పాల్ టెక్నిక్ కళాశాల కు ఇచ్చిన ఘనత ఆర్యవైశ్యులు కోట్ల విలువైన స్థలం ఇచ్చారని అన్నారు. ఆర్యవైశ్యులు సముచిత స్థానం వైఎస్సార్సీపీలో ఇవ్వలేదన్నారు. రోశయ్య ముఖ్యమంత్రి అయితే జగన్ ఎంతో ఇబ్బందులు పెట్టారని అన్నారు ఆఖరికి రోశయ్య మృతి చెందితే వెళ్ళని నాయకుడు జగన్ అన్నారు.

## జనసేన తెలుగుదేశం బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్

**-స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిపై ఈసీ కి ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:
నంద్యాల తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఎండి ఫరూక్ పోటీ చేస్తున్నారని వారి సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని స్థానిక నంద్యాల టిడిపి కార్యాలయం నందు నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , జనసేన నాయకులు పిడతల సుధాకర్ ,పబ్బతి రవికుమార్, గిరిబాబు లు విలేఖరి సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో స్వతంత్ర అభ్యర్థి అయినటువంటి రామాయణం హయాగ్రీవాచారి అనే వ్యక్తి కి ఎలక్షన్ కమిషన్ గాజు గ్లాస్ గుర్తు కేటాయించడం జరిగిందని కానీ వారు ఎన్నికలకు విరుద్ధంగా గాజు గ్లాసు గుర్తుతో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోటోతో ప్రచారం చేసుకోవడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకులు మరియు టిడిపి నాయకులు ఎలక్షన్ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రజలందరూ ఒకటి గమనించాలని జనసేన తెలుగుదేశం పార్టీ బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాత్రమే అని వారి గుర్తు సైకిల్ గుర్తు అని గుర్తించి ప్రజలు అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని విలేకరు సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు సందీప్ ,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.


## పోలింగ్ కు 48 గంటల ముందు నుండి డ్రై డే.

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 09:పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈ నెల 11వ తేదీ నుండి 13 వ తేదీ పోలింగ్ సమయం ముగిసే వరకు మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లతో సహా అన్ని దుకాణాలు మూసివేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు ఎక్సైజ్, సెబ్, పోలీసు అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఆదేశించారు.
గురువారం కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ కు 48 గంటల ముందు నుండి డ్రై డే అంశంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశాల మేరకు పోలింగ్ జరిగే ప్రాంతాల్లో 48 గంటల ముందు నుండి మద్యం, ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై పూర్తి నిషేధం అమలు చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ మద్యం తరలించే సమస్యాత్మక రూట్ల వివరాలను సంబంధిత అధికారులకు ఇవ్వాలని అడిషనల్ ఎస్పీ రమణ కుమార్ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సరిహద్దు చెక్పోస్టల్లో మద్యం రవాణా కాకుండా పూర్తిస్థాయి నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో జిపిఎస్ ట్రాక్ వెహికల్స్ ను గమనిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చెక్ పోస్టు సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా దృశ్యాలను పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న మూడు రోజులు అత్యంత కీలకమని నగదు, మద్యం, వస్తువుల పంపిణీలపై దృష్టి సారించి నియంత్రించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చెక్ పోస్టుల వద్ద అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ రవాణా పై చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపర్డెంట్ మణికంఠ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సూపర్డెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్, డిటిడబ్ల్యూ వెంకట శివప్రసాద్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల టిడిపి అభ్యర్థి ఎన్.ఎం.డి ఫరూఖ్ కు భారీ షాక్



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,బిల్డర్,మరియు సీనియర్ న్యాయవాది,రామ్మోహన్ రెడ్డి వారి అనుచర వర్గం వైసీపీలో చేరిక.కొత్తపల్లె గ్రామంలో బలమైన తెలుగుదేశం పార్టీ వర్గం వైసీపీలో చేరికపై టిడిపికి భారీ షాక్ అని చెప్పవచ్చు.మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్న బిల్డర్ మరియు సీనియర్ న్యాయవాది రామ్మోహన్ రెడ్డి మరియు వారి అనుచర వర్గం.నంద్యాలలో వైసిపి జెండా ఎగురేస్తాం అనే నమ్మకంతో వైసీపీలో చేరుతున్నామన్న అడ్వకేట్ రామ్మోహన్ రెడ్డి..ప్రజలకు తెలుగుదేశం పార్టీపై నమ్మకం కోల్పోయిందన్న న్యాయవాది రామ్మోహన్ రెడ్డి

# రానున్న ఎన్నికల్లో వైసీపీని పునాదులతో సహా పెకిలించాలి.

-జగన్ పాలనలో మహిళలకు భద్రత కరువు.
-వైసీపీ నేతల దోపిడీకి రాష్ట్ర ప్రజలు బలవుతున్నారు.
-ప్రజాగళం సభలో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే

అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మే 09: 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రమంతా ఏకమై వైసీపీ ప్రభుత్వాన్ని పునాదులతో సహా పెకిలించాలని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పుసులూరు టిడిపి నాయకులు పాలూరు గోపాల్ రెడ్డి , పుసులూరు పుల్లయ్య , రామకృష్ణారెడ్డి , దండే నారాయణ , పాలూరు ప్రసాద్ రెడ్డి , భవనాసి సతీష్ , భవనాసి శివరామయ్య , భవనాసి వెంకటేశ్వర్లు , తెలుగు నరసింహులు , చిన్న సంజీవ రాయుడు బ్రాహ్మణ పల్లె టిడిపి నాయకులు సురేంద్ర కుమార్ రెడ్డి , మహేంద్ర కుమార్ రెడ్డి , నరేంద్ర కుమార్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , రఘునాథరెడ్డి , ఓబులం పోలూరు టిడిపి నాయకులు ఏదుల జయచంద్ర రెడ్డి , పైరెడ్డి జోగిరెడ్డి , అలగనూరు భూపాల్ రెడ్డి , పి ఆనంద్ రెడ్డి , బొమ్మన శివారెడ్డి , బత్తుల రామిరెడ్డి , హుస్సేన్ భాష , ఆయుబ్ భాష , షేక్ రఫీ మునగాల నంద్యాల మండల కన్వీనర్ మరియు మునగాల టిడిపి నాయకులు తూము విశ్వనాథరెడ్డి , మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు , మాజీ సర్పంచ్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి భూమా బ్రహ్మానందరెడ్డి , రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ...వైసీపీ పాలనలో రాష్ట్రమంతా అంధకారమైందని రాష్ట్రంలోని అన్ని వర్గాలు బాధితులుగా మారారని. వైసీపీ దుర్మార్గాలను ప్రశ్నించే వారిపై వైసీపీ నేతలు దాడులు, హత్యలతో బెదిరి పులకు పాల్పడ్డారని గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ముఖ్య ంగా టీడీపీ కార్యకర్తలపై వైసీపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని అనేక కష్టాలను ఎదుర్కొన్న రాష్ట్ర ప్రజలకు దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఎన్నికల రూపంలో అవకాశం వచ్చిందని ప్రతి ఒక్కరు ఓటును ఆయుధంగా మలచుకుని రాక్షస ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడించాలని జగన్ పాలనలో మహిళలకు భద్రత లేదని వైసీపీ పాలనలో గత ఐదేళ్లుగా రాష్ట్రం దోపిడీకి గురైందని ఇసుక, మద్యం, మైనింగ్, భూకబ్జాలతో వైసీపీ నేతలు రాష్ట్రాన్ని దోచుకున్నారని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేశారని వైసీపీ పాలనలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలు చేసుకున్నారని అయినా ఈ ప్రభుత్వం తమకేం పట్టనట్టు వ్యవహరిస్తోంది. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రం నుండి కంపెనీలు ప్రక్కనున్న రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఏపీకి కొత్తగా పెట్టుబడులు ఏమీ రాలేదు. యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏపీకి పెట్టుబడులు పెద్దఎత్తున వస్తే, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అవన్నీ పారిపోయాయి. వైసీపీ నేతలకు దోచుకోవడం తప్ప, అభివృద్ధి అంటే అర్థం తెలియదు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక యువతకు



20లక్షల ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేసేలా, సంక్షేమాన్ని అందించేలా సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించారని వాటినన్నింటినీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అమలు చేస్తారని వైసీపీ ఇచ్చిన పథకాలకంటే మెరుగైన పథకాలను చంద్రబాబు ప్రకటించారని వైసీపీ మ్యానిఫెస్టో కూటమి ప్రభుత్వ మ్యానిఫెస్టో ముందు తల దించక తప్పదన్నారు.

## 12, 13 తేదీల్లో రాజకీయ ప్రకటనలపై అభ్యర్థులు ముందస్తు అనుమతి తీసుకోవాలి.

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.



ఆంధ్రప్రగతి నంద్యాల, మే 09: ఈ నెల 13 వ తేదీ పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భాన్ని పురస్కరించుకొని పత్రికల్లో ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనలకు మీడియా సర్టిఫికేషన్ ఆఫ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రెండు రోజుల ముందుగా ఈ నెల 12,13 తేదీలలో ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనలకు ఎంసీయంసి ధృవీకరణ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. అలాగే పత్రికా యాజమాన్యాలు కూడా ఎం.సి. ఎం.సి. ధృవీకరణ ముందస్తు అనుమతి లేకుండా తమ పత్రికలలో రాజకీయ పార్టీల, అభ్యర్థుల ప్రకటనలు ప్రచురించరాదని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## పచ్చ కుట్రలను భగ్నం చేద్దాం

-శిల్పా రవి రెడ్డి.



ఆంధ్రప్రగతి నంద్యాల మే 09:
కూటమి నాయకుల పచ్చ కుట్రలను ఈనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు భగ్నం చేయాలని నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం పట్టణంలోని 32వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేసిన మంచి పనులను, రానున్న రోజుల్లో నంద్యాల నియోజకవర్గానికి చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికల కరపత్రాలను అందజేసి ఓట్లు వేసి వేయించి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ఈ సందర్భంగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ..... కూటమి నాయకులు వైఎస్సార్సీపీపై చేస్తున్న పచ్చ కుట్రలను ఈనెల 13వ తేది ప్రజలు భగ్నం చేయాలని కోరారు. కేవలం ఒక సారి అధికారం చేపట్టిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం జగనన్న సీఎంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసి ప్రజల ఆశీస్సులను మన్నలను అందుకున్నారని, మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలను కొనగించేందుకు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి చేసిన పనులు శ్యూన్యం అన్నారు. తాను కేవలం 3 సంవత్సరాల కాలంలో నంద్యాల రూపురేఖలను మార్చేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. నంద్యాల అభివృద్ధికి ప్రజలు సహకరించి మరోసారి ఆశీర్వదించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి,, ఆశోక్ రెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఏవీఆర్ విద్యాసంస్థల అధినేత వెంకటరామిరెడ్డి, దినేష్ రెడ్డి, మాధవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమీర్ ఖాసిం, గంగుల జనార్ధన్రెడ్డి, సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, దస్తగిరి, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం... పేద ప్రజల అభ్యున్నతే వైఎస్సార్సీపీ లక్ష్యం.

-నాగిని రవి సింగారెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:
రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రజా సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పరిపాలన అందించారని, మంచి చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగేందుకు ఓట్లు వేసి వేయించి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవిసింగారెడ్డి కోరారు. ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని 10వ వార్డులో కౌన్సిలర్ అబ్దుల్ మజీద్ ఆద్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తెలియజేసి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ....జగనన్న నాడు చేపట్టిన పాదయాత్ర సందర్భంగా పేద ప్రజల ఇబ్బందులను, దగ్గరగా చూసి చలించి వారికి మంచి చేయాలన్న లక్ష్యంతో నవరత్నాలనే పథకాలను రూపొందించి వాటిని అమలుచే శారని, అలాగే చెప్పని వాటిని కూడా అమలు చేసిన పేదల అభ్యున్నతికి పాటుపడ్డారని తెలిపారు. ఇటువంటి సీఎం దేశంలో ఎక్కడా లేరన్నారు. జగనన్నను ఆదర్శంగా తీసుకున్న నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి శిల్పా సేవాసమితి ద్వారా పేద ప్రజల సంక్షేమానికి అనేక సేవాకార్యక్రమాలను చేపట్టారని, అలాగే నంద్యాల అభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. మరోసారి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కత్తి శంకర్, విజయ్, మక్బుల్, మన్సూర్, పాంషావలి, అమీర్, న్యాయమత్, దుర్గ, రసూల్, అన్వర్, చాంద్బో, మాజీ వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 16,808 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఉద్యోగులు.

-గురువారం 521 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న అత్యవసర సిబ్బంది.

-కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 09:నంద్యాల జిల్లా కేంద్రం, అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లలో మొత్తం 16,808 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రోజు ఆళ్లగడ్డ నియోజకవర్గం లో 14 మంది ఓటర్లు, శ్రీశైలంలో 138, నందికొట్కూరులో 62, డోన్ లో 64, నంద్యాలలో 198, బనగానపల్లెలో 45 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. గత మూడు రోజుల పాటు జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గెలుపే లక్ష్యంగా శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09: నంద్యాల పట్టణంలోని 42 వార్డు బయటిపేటలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి ఇంటింటికి కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ అధికారం లోకి వస్తే దేశ ప్రజలందరు సుభిక్షంగా ఉంటారు. మహిళాకు రక్షణ దొరుకుతుంది. యువత నిరుద్యోగ బారి నుండి బయట పడుతుంది. అంతే కాకుండా మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు ప్రకటించింది. వంట గ్యాస్ సిలిండర్ 500 రూపాయలుకే అందిస్తుందన్నారు. ఈనెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీని అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రజకులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 09:
నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రజక సామాజిక వర్గం ఆత్మీయ సమావేశం రజక సంఘం నాయకులు మరియు రాష్ట్ర టిడిపి కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , రాష్ట్ర కార్యదర్శులు తులసి రెడ్డి , ఏవిఆర్ ప్రసాద్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. రజక సామాజిక వర్గా అభివృద్ధికి తోడ్పడింది తెలుగుదేశం పార్టీ అని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది అనుకుంటే రజకులను విస్మరించిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రజకులకు దోబీ ఘాట్లు ఏర్పాటు చేస్తామని , వారికి కావాల్సిన ఇస్త్రీ పెట్టెలు మొదలగు పరికరాలు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడుతామన్నారు.
జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను (ఎన్ఎండి ఫరూక్) ,నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి వేయించి భారీ మెజారిటీ గెలిపించాలని రజకులను ఫరూక్ కోరారు .